بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 30.12.2022 (Telugu)**

# మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన, గొప్ప స్థాయి గల బద్రి అనుచరులు హజ్రత్ హంజ రజియల్లాహు అన్‌హు సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 30.12.2022 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) ప్రస్తావన ముగింపులో బద్రి అనుచరుల ప్రస్తావన ఇక్కడితో ముగిసిందని నేను తెలిపి వుంటిని. కాని గతములో ప్రస్తావించబడిన కొందరు అనుచరుల గురించి మరి కొన్ని విషయములు తెలిసినందున వాటిని మరల ప్రస్తావింతును లేదా ముద్రించబడే సందర్భమున అవి చేర్చబడునని నేను చెప్పి వుంటిని. ఈ చరిత్రను వినడం వలన మాకు చాలా ప్రయోజనము కలిగినదని కొందరు వ్రాసినారు. అందుకే ఈ భాగమును కూడ ఖుత్బాలలో ప్రస్తావించడం మంచిదని నేను భావించాను.

ఈ తరుణంలో మొదటి ప్రస్తావన హజ్రత్ హంజ (రజి)ది కొనసాగును. వీరు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చిన్నాన అవుతారు. వారిని చాలా ఆదరించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు హంజ అనే పేరు చాలా ఇష్టముండెను.

హజ్రత్ హంజ (రజి) సతీమణులకు కలిగిన సంతానము గురించి హుజూరె అన్వర్ సంక్షిప్తంగా ప్రస్తావించిన తర్వాత హజ్రత్ హంజ (రజి) ఇస్లాం స్వీకరించిన విషయము గురించి గల కథనమును తెలిపిరి. వారు (రజి) కోపములో ఇట్లనిరి. 'అవును! నేను కూడ ముహమ్మద్ ధర్మమును ఆచరిస్తున్నాను.' దీని గురించి హజ్రత్ హంజ (రజి) ఇట్లు తెలిపిరి. నేను నా తాత ముత్తాతల ధర్మమును వీడినానని నాకు చాలా పశ్చాత్తాపము కలిగినది. నాకు రాత్రి మొత్తం నిద్ర పట్టలేదు. తర్వాత నేను ఖానా కాబా వద్దకు వచ్చి, అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు వేడుకొంటిని. ఓ అల్లాహ్! నా యదను సత్యము కొరకు తెరువుము. అనుమానాలు, సందేహాలను దూరము చేయుము. ఇంకా నేను దుఆ ముగించుకోక ముందే అసత్యము నా నుండి దూరమయ్యెను. అనంతరం నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై, నా పరిస్థితిని మొత్తం వివరించాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నా స్థిరత్వము కొరకు దుఆ చేసిరి. మరొక కథనము ప్రకారము హజ్రత్ హంజ (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. నాకు హజ్రత్ జిబ్రాయీల్‌ను వారి అసలు రూపంలో చూపండి.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బదులిచ్చిరి. మీకు వారిని దర్శించే శక్తి లేదు. వారు (రజి) పట్టు బట్టగా తన చోట కూర్చో అని చెప్పిరి. కథకుడు ఇట్లు తెలిపెను. అనంతరం హజ్రత్ జిబ్రాయీల్ ఒక కట్టెపై ప్రభవించిరి. ఆ కట్టెపై అన్యారాధకులు ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు తమ దుస్తులను వ్రేలాడదీసేవారు. నువ్వు అటు చూడమని వారు సల్లం తెలిపిరి. వారు (రజి) అటు వైపు చూడగా ఇట్లు చూసిరి. జిబ్రాయీల్ రెండు పాదములు ఒక విలువైన పచ్చటి రాయి మీద జబర్జద్ మాదిరిగా వున్నాయి. చూడగానే హజ్రత్ హంజ (రజి) స్పృహ కోల్పోయి క్రింద పడిపోయిరి.

హిజ్రి 2వ సంవత్సరం సఫర్ నెలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విద్దాన్ యుద్ధము కొరకు ముహాజిర్ల ఒక బృందముతో పాటు బయలు దేరిరి. అప్పుడు ఇస్లాం పతాకము హజ్రత్ హంజ (రజి) చేతిలో వుండెను. హిజ్రి 2వ సంవత్సరం జమాదివుల్ ఊలా నెలలో మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా ఖురైషీల తరపున ఏదో సమాచారము పొంది 150 నుండి 200 ముహాజిర్లతో కలిసి యుద్ధము కొరకు బయలు దేరిరి. అప్పుడు కూడ ఇస్లాం పతాకము హజ్రత్ హంజ (రజి) చేతిలో వుండెను. బదర్ యుద్ధములో అసలు యుద్ధము కంటే ముందు ఒంటరిగా జరిగే పోరాటం కొరకు అత్బ, తన సోదరుడు, కుమారుడు వలీద్‌తో కలిసి తమ సైన్యము కంటే ముందుకు వచ్చిరి. అరబ్ ప్రాచీన అచారము మేరకు వ్యక్తిగత పోరాటం కొరకు పిలుపునిచ్చిరి. వారిని ఎదురించుటకు అన్సార్ ముందుకు వచ్చిరి. వారిని నివారిస్తు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (రజి), హజ్రత్ హంజ (రజి), హజ్రత్ ఉబైదహ్ బిన్ ముత్తలిబ్ (రజి)ను ముందుకు రావాలని ఆదేశించిరి. వీరు ముగ్గురు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత సమీప బంధువులు. ప్రతి ప్రమాద సందర్భమున తమ బంధువులు అందరికంటే ముందుకు రావాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆశించేవారు. వలీద్‌కు పోటీగా ఉబైదహ్ బిన్ ముత్తలిబ్, అత్బకు పోటీగా హంజ, షైబకు పోటీగా అలీ ముందుకు వచ్చిరి. అలీ (రజి), హంజ (రజి) తమ శత్రువులను ఒకటి రెండు దాడులతోనే హత్య చేసి, క్రింద పడేసిరి. కాని ఉబైదహ్, వలీద్ పరస్పరం కొన్ని దాడులు చేసుకున్నారు. తుదకు ఇరువురు ఒకరు మరొకరి చేతిలో గాయ పడి క్రింద పడిపోయిరి. కావున అలీ (రజి), హంజ (రజి) వెంటనే వలీద్‌ను హతమార్చి, ఉబైదహ్‌ను ఎత్తుకెళ్లి తమ క్యాంపులో చేర్చిరి. అయినను ఈ దాడితో వారు కోలుకోలేక పోయిరి, బదర్ నుండి తిరిగి వస్తుండగా మార్గమధ్యలోనే వారు తుది శ్వాస విడిచిరి.

మద్యమును నిషేధించడం కంటే ముందు హజ్రత్ అలీ (రజి)కు చెందిన ఆడ ఒంటెలను మత్తులో వుండగా హజ్రత్ హంజ (రజి) ఎంతో నిర్దాక్షిణ్యముగా చంపి వేసిరి. ఈ విషయము హజ్రత్ అలీ (రజి)కు తెలియగా వారికి చాలా దుఃఖము కలిగెను. వారు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై మొత్తం సంఘటనను వివరించిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వివరములన్నిటిని విన్న తర్వాత సంఘటన స్థలానాకి చేరుకొని, అసంతృప్తిని వ్యక్తపర్చిరి. హజ్రత్ హంజ (రజి) అప్పుడు మత్తులో వుండిరి. వారందరిని చూసి ఇట్లనిరి. మీరందరు నా తండ్రి, తాతల బానిసలు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే అక్కడి నుండి తిరిగి వచ్చేసిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మద్యపానము నిషేధించబడిన తర్వాత అనుచరులు (రజి) మద్యపానము జోలికి కూడ

పోలేదు. అనచరుల స్థాయి ఇంత గొప్పగా వుండెను.

బనూ ఖైన్‌ఖాతో జరిగిన యుద్ధములో హజ్రత్ హంజ (రజి) ముందు వరుసలో వుండిరి. ఈ యుద్ధములో కూడ ఇస్లాం పతాకము హజ్రత్ హంజ (రజి) చేతిలో వుండెను. బనూ ఖైన్‌ఖా మదీనలో వున్న యూదుల తెగలలో ఒకటి. ఇది మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగిన ఒప్పందమును అందరి కంటే ముందుగా ఉల్లఘించెను. బదర్ యుద్ధము తర్వాత వీరు చాలా తిరుగుబాటును మొదలు పెట్టిరి. ఆగ్రహము, అసూయను వెల్లడిస్తు ఒప్పందమును ఉల్లఘించిరి. ఒక ముస్లిం మహిళ ఏదో కొనుగోలు చేయుటకు ఒక యూదుని దుకాణములోకి వెళ్లెను. కొందరు యూదులు ఆమెను ఎంతో వక్ర బుద్ధితో బెదిరించిరి. స్వయంగా దుకాణాదారుడే ఒక దుష్టత్వానికి పాల్పడుతు ఆ మహిళ లంగ క్రింది భాగమును పట్టుకొని ఆమెకు తెలియకుండానే అతి తెలివితో వీపు పైన జాకెట్‌కు ముల్లుతో కుచ్చి వ్రేలాడ దీసెను. ఆ మహిళ నిలబడగా లెంగ పైకి లేచి నగ్నముగా మారినది. అప్పుడు ఆ యూదులు గట్టిగా నవ్వసాగిరి. ముస్లిం మహిళ సిగ్గుతో అరుస్తు సహాయము కోరెను. దైవికముగా అదే సమయములో అక్కడి నుండి ఒక ముస్లిం యువకుడు వెళ్తుండెను. అతడు తక్షణమే చేరుకొనెను. పరస్పరం పెనుగులాటలో యూదుడైన దుకాణా దారుడు హతమయ్యెను. అనంతరం ఆ ముస్లింపై నలు వైపుల నుండి ఖడ్గముల మోత మ్రోగెను. స్వాభిమానుడైన ఆ ముస్లిం అక్కడే ప్రాణాలు కోల్పోయెను. ఈ సంఘటన వలన ముస్లిములు, యూదుల మధ్య యుద్ధవాతావరణం ఏర్పడెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగా వారు సల్లం బనూ ఖైన్‌ఖా నాయకులను పిలిపించి, ఈ పద్ధతి మంచిది కాదని సూచిస్తు ఇట్లనిరి. మీరు ఇలాంటి చర్యలకు పాల్పడకండి, దేవునితో భయపడండి. బనూ ఖైన్‌ఖా నాయకులు విచారము వ్యక్తము చేసే బదులు వారెంతో నిర్లక్ష్యముగా సమాధానలిస్తు ఇట్లనిరి. బదర్ విజయము వలన మీరు గర్వపడకండి, మాతో పాటీ పడ్డప్పుడు యుద్ధవీరులు ఎలా వుంటారో మీకు తెలస్తుంది. కావున చేసేదేమి లేక వారు సల్లం అనుచరుల ఒక బృందమును తీసుకొని బనూ ఖైన్‌ఖా కోటల వైపు బయలు దేరిరి. బనూ ఖైన్‌ఖా వెంటనే యుద్ధమునకు సిద్ధమై, అప్పటి పద్ధతి ప్రకారము కోటల ద్వారములను మూసుకొని కూర్చొనిరి. ముస్లిములు బనూ ఖైన్‌ఖా కోటలను చుట్టుముట్టిరి. 15 రోజుల వరకు ఈ ముట్టడి కొనసాగెను. తుదకు బనూ ఖైన్‌ఖా శక్తిహీనులై అహంకారము పనికిరానప్పుడు వారొక నిబంధనతో కోటల తలుపులు తెరిసిరి. మా ధనము ముస్లిముల వశమగును, కాని మా ప్రాణములు, భార్యాపిల్లలపై ముస్లిములకు ఎలాంటి హక్కు వుండదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నిబంధనను ఆమోదించిరి. వాస్తవానికి మూసా (అ) శాసనము ప్రకారము వీరందరు మరణ శిక్షకు అర్హులు. కాని ఒకటి: ఈ జాతి వారిది ఇది మొదటి నేరము అయినందున, రెండవది: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో దయాళువు, కరుణామయులైనందున చివరి చికిత్స అయిన శిక్ష వైపు అడుగు వేయలేదు. ఇటువంటి పరిస్థితిలో ఈ తెగవారు మదీనాలో వుండుట పక్కలో బళ్ళెంతో సమానముండెను. అందుకే బనూ ఖైన్‌ఖా వారు మదీనాను విడిచి వలస పోవాలని వారు సల్లం తీర్పు వెల్లఢించిరి. వారి నేరమును బట్టి చూస్తే ఇదెంతో దయతో కూడిన తీర్మానము. ఇందులో ఆత్మ రక్షణ కోణము కూడ దాగి వుండెను. బనూ ఖైన్‌ఖా ప్రశాంతంగా సిరియా వైపు వలస వెళ్లిపోయిరి.

హజ్రత్ హంజ (రజి) ఉహద్ యుద్ధములో అమరులైరి. అల్లాహ్ తఆలా దీని వార్త ముందుగానే దివ్య స్వప్నము ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇచ్చెను. అనగా తాను ఒక మేకను వెంటాడుతున్నట్లు, తర్వాత దానిని హత్య చేసినట్లు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూసిరి.

తన ఖడ్గ మొన భాగము విరిగి పోయినట్లు సైతం తిలకించిరి. దీనికి భావము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి. మేకను హత్య చేయడమనగా నేను శత్రువుల నాయకుణ్ణి హతమార్చుదును, కాని ఖడ్గ మొన విరిగి పోవడమనగా నా వంశములోని సమీప వ్యక్తి ఒకరు అమరులగుదురు. ఇలా ఈ యుద్ధములో హ‌జ్రత్ హంజ (రజి) అమరులైరి. అన్యారాధకుల ప్రముఖ నాయకుడైన తల్హాను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హతమార్చిరి.

అమరులైన తర్వాత హ‌జ్రత్ హంజ (రజి) ముస్లకు గురైరి. శత్రువులు వారి ముఖమును చెడగొట్టిరి, ముక్కు, చెవులు కోసి వేయబడెను, కడుపు చీల్చబడెను. వారి (రజి) ఈ స్థితిని చూసినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర దుఃఖమునకు గురైరి. ఒక కథనము ప్రకారము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను ఖురైష్‌లోని ముప్పై, మరొక కథనము మేరకు వారు సల్లం ప్రమాణము చేసి ఇట్లనిరి. నేను వారి 70 మందికి ముస్ల చేయుదును. అప్పుడు ఈ సూక్తి అవతరించెను. (అన్యాయవర్తులను) మీరు శిక్షించ వలసి వచ్చినచో మీకు అన్యాయము జరిగినంతే శిక్ష విధించుము. మీరు సహనము వహించినచో వారికి అది మంచిది. (అన్నహ్‌ల్:127)

హ‌జ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) ఒక ఉపదేశమును అనుసరిస్తు హ‌జ్రత్ హంజ (రజి) మృతువుపై గట్టిగా రోధించుట, దాని నుండి నివారించు సంఘటనను హుజూరె అన్వర్ ఇట్లనిరి. అన్సార్ మహిళలు హ‌జ్రత్ హంజ (రజి) మృతువుపై గట్టిగా రోధిస్తు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాగా వారు సల్లం వారికి కృతజ్ఞతలు తెలిపిన తర్వాత ఇలా చేయకూడదని సూచించిరి.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఎల్లుండి క్రొత్త సంవత్సరం మొదలవుతుంది. ఇన్ షా అల్లాహ్. దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా నూతన సంవత్సరంలోని శుభములను మనకు అందించుగాక! జమాఅత్ కొరకు కూడ ఇది శుభదాయకమగుగాక! శత్రువుల ప్రణాళికలన్నిటిని అల్లాహ్ తఆలా నిర్వీర్యం చేయుగాక! ప్రపంచవ్యాప్తంగా వున్నటువంటి జమాఅత్‌లను అల్లాహ్ తఆలా అనుగ్రహిస్తు తమ జన్యోద్దేశమును పూర్తి చేయువారిగా మార్చుగాక! ఇదే విధంగా వీరిని యుద్ధముల నుండి రక్షించాలని తరచుగా దుఆలు చేయండి. పరిస్థితులు రోజు రోజుకు ప్రమాదకరంగా మారిపోతున్నాయి. వినాశనము దూసుకొస్తున్నది. ఏమి తెలియడం లేదు, ప్రతి ఒక్కరు తమ స్వార్థములను ఆశిస్తున్నారు. అల్లాహ్ తఆలా కరుణించుగాక! తమ పీడిత సోదరుల కొరకు కూడ చాలా దుఆలు చేయండి. రోబోవు సంవత్సరం అల్లాహ్ తఆలా అన్ని రకాల దౌర్జన్యము, హింస నుండి అహ్మదియ్య జమాఅత్‌ను రక్షించుగాక! (ఆమీన్)

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహూ వనస్తఈనుహూ వనస్తఘ్‌ఫిరుహూ వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*